ఓవైపు ఖాళీలు.. మరోవైపు పనిభారం

-మూడు కార్పొరేషన్లలో సిబ్బంది కొరత
-ఉన్నవారికి సైతం అదనపు బాధ్యతలు
-పని ఒత్తిడితో అధికారులు సతమతం
-అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పలువురు ఉద్యోగులు

హైదరాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: విభజన ప్రక్రియలో భాగంగా జీహెచ్ఎంసీ నుంచి కీలక అధికారులను, సిబ్బందిని కొత్తగా ఏర్పడిన సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు బదిలీ చేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 303 మంది అధికారులు, సిబ్బంది, మల్కాజ్‌గిరికి 300 మంది అధికారులు, సిబ్బందిని బదిలీ చేశారు. అడ్డగోలుగా జరిగిన ఈ బదిలీలు సేవలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అవగాహన లేని వారికి కొత్త బాధ్యతలు, సంబంధం లేని విభాగాలకు సిబ్బందిని నియమించడం ద్వారా పౌరుల ఇబ్బందులు అధికమయ్యాయి. అలాగే జీహెచ్ఎంసీలోని ఫైనాన్స్, రెవెన్యూ, ఐటీ విభాగాలకు అదనపు కమిషనర్ గా వ్యవహరిస్తున్న అనురాగ్ జయంతి రాజేంద్రనగర్ జోన్ కు జోనల్ కమిషనర్ గా కూడా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రియాంక ఆలకు హెల్త్ విభాగం అదనపు కమిషనర్ గా, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ కు శానిటేషన్ విభాగం అడిషనల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో పాటు శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన చంద్రకలకి ఎలక్షన్ వింగ్‌కు అదనపు కమిషనర్ బాధ్యతలను అదనంగా అప్పగించారు. జీహెచ్ఎంసీలోని అర్బన్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ (యూసీడీ) వింగ్ కు అదనపు కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించిన ఎన్ పంకజను సర్కారు జలమండలి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా నియమించటంతో ఆమె బాధ్యతలను అదనపు కమిషనర్ మంగతాయారకు అప్పగించారు. కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణకు అదనంగా అదనపు కమిషనర్ అడ్మిన్ బాధ్యతలను అప్పగించారు. ఇక ఇంజనీరింగ్ విభాగంలో ప్రాజెక్ట్ కి వేరుగా చీఫ్ ఇంజ నీర్ (సీఈ), మెయింటెనెన్స్ కి వరుగా సీఈ ఉం డేది. ఇప్పుడు విభజన తరువాత మూడు కార్పొరేషన్లకి ఈ రెండింటిని కలిపి ఒక సీఈనే నియమించారు.

జీహెచ్ఎంసిలో ఖాళీలు..

సిఎంఎస్, ఎంఎంఎస్‌కు ఉద్యోగులు బదిలీ కావడంతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పలు విభాగాలు ఖాళీ అయ్యాయి. పాత సిబ్బంది వెళ్లిపోవడం, కొత్త వారు ఇంకా బాధ్యతలు చేపట్టకపోవడంతో ఫైళ్లు ఎకడిక నిలిచిపోవడం సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఉన్న అధికారులకే అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నది. ఒకే అధికారికి రెండు మూడు విభాగాల బాధ్యతలు ఇవ్వడంతో వారు పనిభారంతో సతమతమవుతున్నారు. మొత్తంగా గడిచిన కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ హడావుడి నిర్ణయాల వల్ల అభివృద్ధి పనులు మందగించడమే కాకుండా, ప్రజలకు అందాల్సిన కనీస సేవలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. కేవలం పైస్థాయిలోనే కాదు, అన్ని విభాగాల్లోనూ పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ విభాగంలో కీలకమైన పోస్టులను కుదించారు. జీహెచ్ఎంసీలో ఖాళీ అయిన పలు విభాగాలకు అదనపు కమిషనర్లను నియమించేందుకు అధికారులు లేకపోవటంతో పలువురు జోనల్ కమిషనర్లకు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలకు అదనపు కమిషనర్లుగా బాధ్యతలను అప్పగించారు. కొందరు అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు రెండు నుంచి మూడు విభాగాల బాధ్యతలను అప్పగించటంతో అధికారులు పని ఒత్తిడికి గురవుతున్నట్లు కనిపిస్తుంది. అదనపు విధుల నిర్వహణ కారణంగా ఆఫీసర్లు ఎపుడు ఎక్కడ అందుబాటులో ఉంటారో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. రెవెన్యూ విభాగంలో ఎస్టేట్స్ విభాగాన్ని విలీనం చేయడంతో, ఆస్తుల రక్షణ, పన్నుల వసూళ్లపై పట్టు తగ్గుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజలతో నేరుగా సంబంధం ఉండే శానిటేషన్, హెల్త్, ఎలక్షన్స్,యూసీడీ వంటి కీలక విభాగాలకు పూర్తిస్థాయి అధికారులు లేరు. ఉన్నవారికే వీటిని అదనపు బాధ్యతలుగా అప్పగించారు. అదనపు బాధ్యతలు అప్పగించడంపై కొందరు అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.



హైదరాబాద్ వార్త

లోన్ యాప్ మోసాలపై జాగ్రత్త..!

-నగర ప్రజలకు హెచ్చరించిన సిటీ పోలీస్ సైబర్ క్రైమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 16 ,ప్రభాతవార్త

ఇటీవల అక్రమ లోన్ యాప్ల ద్వారా జరుగుతున్న మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ యాప్లు "తక్కువ డాక్యుమెంట్లు..కేవలం ఆధార్ కార్డుతోనే లోన్ అప్రూవల్..5 నిమిషాల్లో రుణం" వంటి ఆకర్షణీయమైన వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నాయి. రుణం ఇచ్చిన తర్వాత అధిక వడ్డీలు, దాచిన ఛార్జీలు విధించడం మాత్రమే కాకుండా, బాధితుల మొబైల్లోని కాంటాక్ట్స్, ఫోటోలు సేకరించి బెదిరింపులు, అవమానకర సందేశాలు పంపుతూ డబ్బు వసూలు చేస్తున్నారు. ప్రజలకు తెలియని లేదా నిర్ధారణ లేని లోన్ యాప్లను డౌన్లోడ్ చేయకుండా, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు నగర ప్రజలను హెచ్చరిస్తున్నారు.



లోన్ యాప్ మోసాలు ఇలా..

- సోషల్ మీడియా, ఎస్ఎంఎస్‌లు లేదా ఆన్‌లైన్ ప్రకటనల ద్వారా 'మినిమం డాక్‌మెంట్ వెరిఫికేషన్, అతిత్వరలో లోన్ మంజూరు" అంటూ ప్రజలను ఆకర్షిస్తారు.
- అనధికారిక లోన్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయమని చెబుతారు. యాప్ ఇన్‌స్టాల్ చేసిన వెంటనే కాంటాక్ట్స్, గ్యాలరీ, మెసేజ్‌లు వంటి వ్యక్తిగత డేటాకు యాక్సెస్ పొందుతుంది
- మొదట చిన్న మొత్తాన్ని అకౌంట్‌లో జమ చేస్తారు. కానీ రుణ కాలం చాలా తక్కువగా (సాధారణంగా 7 రోజులు) ఉండి, అధిక వడ్డీ మరియు ప్రాసెసింగ్ ఫీజులు విధిస్తారు.
- చెల్లించాల్సిన మొత్తం అనూహ్యంగా పెరుగుతుంది. కొన్నిసార్లు బాధితుడు అడగకపోయినా మరోసారి డబ్బు జమ చేసి, మరింత రుణం పేరుతో వసూలు చేస్తారు.
- చెల్లింపులో ఆలస్యం అయితే బాధితుడి కాంటాక్ట్స్‌కు కాల్స్ / మెసేజ్‌లు చేస్తారు మార్ఫింగ్ ఫోటోలు పంపించి అవమానపరుస్తారు లీగల్ యాక్షన్ తీసుకుంటామని బెదిరిస్తారు
- వివిధ నంబర్ల నుండి కాల్స్ చేస్తూ మానసిక ఒత్తిడి కలిగిస్తారు, తద్వారా బాధితుడు భయంతో డబ్బు చెల్లించేలా చేస్తారు.
- కేవలం ఆధార్‌తో లోన్" వంటి ఆఫర్లపై అప్రమత్తంగా ఉండండి.చాలా తక్కువ డాక్యుమెంట్లతో వెంటనే లోన్ ఇస్తామని చెప్పేవి అనుమానాస్పదం
- అధికారికంగా నిర్ధారించని లింకులు జాగ్రత్తగా చూడండి: బ్యాంక్ అప్‌డేట్‌లు, క్యాష్‌బ్యాక్‌లు, వెరిఫికేషన్, లేదా ప్రభుత్వ ప్రయోజనాల పేరుతో వచ్చే లింకులు క్లిక్ చేయవద్దు.

-యాప్ అనుమతులను పరిశీలించండి. కాంటాక్ట్స్, గ్యాలరీ వంటి అవసరం లేని అనుమతులు కోరితే వెంటనే అప్రమత్తంగా ఉండండి.

- వ్యక్తిగత డేటా పంచుకోవద్దు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ వివరాలు సున్నితమైన సమాచారాన్ని తెలియని యాప్‌లలో నమోదు చేయవద్దు.
- వేధింపులకు భయపడవద్దు. మోసగాళ్ల బెదిరింపులకు లోనవ్వకుండా చట్టపరమైన సహాయం పొందండి.

- ఆధారాలను భద్రపరచండి. ఫిర్యాదు చేసే ముందు చాట్‌లు, లావాదేవీలు, స్క్రీన్‌షాట్‌లు వంటి ఆధారాలను సేవ్ చేసుకోండి.
- అనుమానాస్పద యాప్‌లను నివేదించండి.జాగ్రత్తగా మరియు అప్రమత్తంగా ఉండండి. సైబర్ మోసాలను 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సైబర్ క్రైమ్ పోలీసులు కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి తో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఅర్జీలపై అధికారులు శాఖల వారీగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వాట్సాప్ ద్వారా అందిన దరఖాస్తులను కూడా అదే ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. పెండింగ్ అర్జీలపై శాఖల వారిగా సమీక్షించి అట్టి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హౌసింగ్ శాఖ 178, (హౌజింగ్ 4, ఇందిరమ్మ ఇండ్లు 174), రెవెన్యూ 46, ఇతర శాఖలు 14 కలిపి మొత్తం 238 ఆర్జీలు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ జ్యోతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఆశన్న, కోటాజి, ప్రవీణ్ కుమార్ ,ఇలియస్ అహ్మద్, జి.ఎం.పరిశ్రమల శాఖ పవన్ కుమార్ , జిల్లా అధికారులు, ఆర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి, డిఆర్‌వో వెంకటాచారి తదితరులు

మల్కాజిగిరి, సైబరాబాద్ నగరపాలక సంస్థలో ప్రజావాణి

ఎంఎంసిలో ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, చిత్రంలో అదనపు కమిషనర్ సి.ఎన్.రఘుప్రసాద్ తదితరులు

ఫిర్యాదులను పరిశీలిస్తున్న కమిషనర్ జి.సృజన

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మల్కాజిగిరి నగరపాలక సంస్థ (ఎంఎంసి) ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల విభాగాధిపతులు, జోనల్, సర్కిల్ కార్యాలయాలలో సంబంధిత జడ్సిలు, డిసిలు పాల్గొన్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ టి. వినయ్ క్రిష్ణారెడ్డి అన్ని విభాగాల విభాగాధిపతులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా పౌర సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో 15 విభాగాల వారిగా ఫిర్యాదులు అందాయి. వాటిలో ఇంజనీరింగ్ మూడు, ఎలక్ట్రికల్ ఒకటి, పారిశుధ్యం ఒకటి, టౌన్ ప్లానింగ్ 10 ఫిర్యాదులు నమోదయ్యాయి.

హరిత వ్యర్థాల తొలగింపుకు స్పెషల్ డ్రైవ్...

హరిత వ్యర్థాల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఆయన సోమవారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అదనపు కమిషనర్ (పారిశుధ్యం), జడ్సిలు, డైరెక్టర్ (యుబిడి), జడ్సిలు ,డీసీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. హరిత వ్యర్థాల తొలగింపు కోసం రెండు రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ కొనసాగించాలన్నారు.దీని పర్యవేక్షణ కోసం ప్రతీ రెండు సర్కిళ్లకు ఒక ఇంచార్జ్ ను అదనపు కమిషనర్ (పారిశుధ్యం) సి.ఎన్ రఘుప్రసాద ఏర్పాటు చేశారు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని గ్రీన్ వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ డైరెక్టర్ (యుబిడి) ఎన్.సునందను ఆదేశించారు. ప్రతి సోమవారం గ్రీన్ వేస్ట్ తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి ఆర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం మాదాపూర్ న్యాక్ బిల్డింగ్ లోని సిఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ జి.సృజన , అదనపు కమిషనర్ లు, విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. సిఎంసీ ఏర్పాటైన తర్వాత తొలిసారి నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు,వినతులు పౌరుల నుంచి అందాయని తెలిపారు.

ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిఎంసీ కమిషనర్ జి సృజన మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

విభాగాల వారీగా వచ్చిన ఫిర్యాదులు, వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు.

ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం.

బేగంపేట ఫిబ్రవరి 16,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి దంపతులు,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ల కుటుంబ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహాకా శేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాత్రి శివాభిషేకం నిర్వహించారు.ఈ ఉత్సవాలను తిలకించేందుకు జంట నగరాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

న్యాయవాది హత్యను ఛేదించిన పోలీసులు

-కుటుంబ సమస్యలు,ఆర్థిక లావాదేవిల కారణంగానే హత్య
-ఏడు మంది నిందితులు అరెస్టు..రిమాండ్‌కు తరలింపు
-వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్

అత్తాపూర్ ఫిబ్రవరి16, ప్రభాతవార్త : అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ చింతల్ మెట్‌లో సంచలనం సృష్టించిన అడ్వకేట్ మహ మ్మద్ ఖదీర్ హత్య కేసును సవాలుగా తీసుకున్న అత్తాపూర్ పోలీసులు 28 గంట లలోనే కేసును చేధించి నిందితులను రిమాండ్‌కు తరలించారు. సోమవారం అత్తాపూర్ పోలీసు స్టేషన్‌లో ఎసిపి శ్రీనివాస్,సిఐ నాగేశ్వర్ రావులతో కలిసి డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీల కారణంగానే ఈ హత్య జరిగినట్లు వెల్లడించారు.మృతుడు ఖదీర్‌కు 2014లో తబుసం ఫాతిమాతో వివాహం కాగా, 2025లో సమీరా బేగం అనే మహిళను రెండవ వివాహం చేసుకున్నట్లు తెలిపారు.గత కొద్ది రోజులుగా ఖదీర్ మొదటి భార్య తబుసం ఫాతిమా మధ్య తీవ్ర విభేదాలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు.ఈ క్రమంలో తన మొదటి భార్య సోదరుడు ఏం.డి. హనీఫ్‌ను చంపేస్తానని ఖదీర్ బెదిరించాడని, దీంతో ప్రతీకారంగా హత్యకు పథకం రూపొందించినట్లు పోలీసులు తెలిపారు. ఖదీర్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్న అతని బామ్మర్దులు ఏం.డి. హనీఫ్ (26), అబ్దుల్ కరీం (29), మహమ్మద్ అర్షద్ (26)వారి స్నేహితులు మహమ్మద్ ముస్తాక్ (25), అఖిల్ పాషా (29), మహమ్మద్ అబ్దుల్ కరీం (31), షేక్ ఇస్మాయిల్ (27) సహకారంతో,ఖదీర్ ఆఫీసులో ఉన్న సమయంలో ముకుమ్మడిగా కత్తులు, ఇనుప రాడ్డుతో దాడి చేశారు.తీవ్రంగా గాయపడిన ఖదీర్ రక్తపు మడుగులో కొట్టుమిట్టలాడుతూ అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య అనంతరం నిందితులు పరారయ్యారని,సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో ఏడు మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.వారి వద్ద నుంచి 2 కత్తులు, 1 ఇనుప రాడ్డు, 3 ద్విచక్ర వాహనాలు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.ఈ కేసును అత్యంత ప్రతిభతో చేధించిన ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బృందాన్ని అభినందించారు.

మహిళ హత్య కేసులో పూజారికి యావజ్జీవ కారాగార శిక్ష

మల్కాజిగిరి ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : దేవాలయానికి వచ్చిన మహిళ మెడలో బంగారు ఆభరణాలు దోచుకుని ఆమెను హత్య చేసి, ఆలయంలోనే డ్రమ్ములు దాచిపెట్టినటువంటి సంఘట నలు నేరస్తునికి న్యాయస్థానం జీవిత ఖైదీ విధించింది. మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయానికి 2022 సంవత్సరం ఏప్రిల్ 18వ తేదీన ఉమాదేవి 56 ఆల యానికి దర్శనానికి వచ్చింది . ఈ సమయంలో ఆలయ పూజారి అనుము ల మురళీకృష్ణ 46 గుడికి వచ్చిన ఉమాదేవి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు దోచుకుని హత్య చేసి బంగారు ఆభరణాలు అమ్ముకోవడం జరిగింది మహిళను దారుణంగా చంపి డ్రమ్ములోనే దాచిపెట్టడం తీవ్ర సంచలనంగా మారింది. . మల్కాజిగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు అప్పటి ఐవో నరేష్ రెడ్డి శ్యాంప్రసాద్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ రావు దర్యాప్తు చేసి కోర్టుకు సమర్పించారు. కేసును విచారించిన న్యాయ మూర్తి డి కిరణ్ కుమార్ నిందితుని దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ కారాగార శిక్ష సోమవారం తీర్పు వెల్లడించారు. ఈ తీర్పుతో బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు ఈ ఈ ఘటన మల్కాజ్గిరి ప్రాంతంలో మరోసారి టీవీఎస్ చర్చనీయాంశంగా మారింది

పూజారి అనుముల మురళీకృష్ణ

బేగంపేట అపార్ట్‌మెంట్‌లో చోరీ

-కుమార్తె ఇంటికి వెళ్ల తిరిగి వచ్చేసరికి ఇల్లుగుల్ల
-బంగారంతో పాటు 60వేల నగదు దోచుకెళ్లిన దొంగలు.

బేగంపేట ఫిబ్రవరి 16,ప్రభాతవార్త

బేగంపేట పరిధిలో సత్య కృష్ణ సిరి సంపద అపార్ట్‌మెంట్ లోని మూడవ అంతస్తులో నివసించే ఎం.అనురాధ అనే మహిళ ఇంట్లో దొంగతనం జరిగింది.మహాశివరాత్రి పర్వదినం రోజున కవాడీగూడా లో నివసిస్తున్న తన కుమార్తె ఇంటికి వెళ్లిన మహిళ తిరిగి సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసారు.బేగంపేట ఇన్స్పెక్టర్ సైదులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ సత్య కృష్ణ సిరి సంపద అపార్ట్‌మెంట్ లోని 302 ప్లాట్‌లో అనురాధ ఒంటరిగా నివసిస్తుంది.ఆమె ఆదివారం మధ్యాహ్నం కవాడీగూడా లో ఉంటున్న తన కుమార్తె ఇంటికి వెళ్లింది.సోమవారం ఉదయం ఆమె ఇంటికి పనిచేసేందుకు వచ్చిన పనిమనిషి ఇంటి తాళాలు పగుల గొట్టి ఉండటం గమనించి వెంటనే ఇంటి యజమానురాలుకి సమాచారం ఇచ్చిందన్నారు.ఆమె వెంటనే అపార్ట్‌మెంట్‌లోని తన ఫ్లాట్‌కు వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం,ఇంట్లోని వస్తువులు చిందర వందరగా పడి ఉండటం గమనించి వెంటనే బేగంపేట పోలీసులకు సమాచారం ఇచ్చిందన్నారు.బాధితురాలు తనకు చెందిన సుమారు 30తులాల బంగారం,60వేల నగదు పోయినట్లు ఫిర్యాదు చేసారన్నారు. ముందు కొంత వెండి కూడా పోయినట్లు ఆమె చెప్పినప్పటికీ వెండి ఇంట్లోనే లభ్యమైందన్నారు.సంఘటనా స్థలంలో క్లూస్ టీం ఆధారాలు సేకరించింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ సైదులు తెలియజేసారు.దొంగతనం జరిగిన ఇంటిని బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి సందర్శించారు.

కుష్టువ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

-ఎన్‌హెచ్ఆర్‌సి మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్

హైదరాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: కుష్టు వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు. ఈమేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తుల హక్కులు, గౌరవం అలాగే సామాజిక సమానత్వాన్ని రక్షించడం ఎన్‌హెచ్ఆర్‌సి ముఖ్య బాధ్యత అన్నారు.కుష్టు వ్యాధి అనేది ప్రాచీనకాలం నుండి వస్తున్న వ్యాధి అని ఇది పూర్తిగా నయం చేయగలిగిన వ్యాధి అన్నారు. సమయానికి మెరుగైన ఔషధ చికిత్స అందిస్తే పూర్తిస్థాయిలో నివారణ సాధ్యమని తెలిపారు. అయితే ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయవచ్చునన్నారు. కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహలు, సామాజిక వివక్షతో ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, గౌరవప్రద పురావాసం, ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి, సామాజిక భద్రతా పథకాలు అలాగే విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల ఆధారిత సమగ్ర దృక్పథం అవలంబించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా లెప్రసీ బాధితులకు అందుతున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు, స్క్రీనింగ్ కార్యక్రమాలు, ఫీల్డ్ స్థాయి సిబ్బందికి మెరుగైన శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాల వివరాలను సమగ్రంగా వివరించారు. సమీక్షలో భాగంగా 2023-2027 జాతీయ వ్యూహాత్మక ప్రణాళిక మరియు రోడ్‌మ్యాప్, అలాగే నేషనల్ లెప్రసీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ అమలు స్థితిని పరిశీలించారు. అనంతరం క్షయ వ్యాధితో బాధపడుతున్న బాలలకు పోషకాహార కిట్లను జిల్లా కలెక్టర్‌తో కలసి అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటాచారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వెంకటి, డా. సరస్వతి, రాజేందర్, అక్కేశ్వర్ రావు, వందన, అశోక్ చక్రవర్తి, చల్లా దేవి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్తాకుమార్ గుప్త, కలెక్టర్ హరిచందన తదితరులు

కూకట్‌పల్లిలో నాలుగు రోజులుగా ఇంట్లోనే మహిళ మృతదేహం..

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో నాలుగు రోజుల క్రితం మృతి చెందిన మృతదేహాన్ని ఖననం చేయకుండా ఉంచడం స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. రామకృష్ణ నగర్‌లోని శ్రీ సాయి భరద్వాజ అపార్ట్‌మెంట్‌లో చోటుచేసుకున్న వింత సంఘటన కలకలం రేపింది. అపార్ట్‌మెంట్‌లో నివసించే శైలజ (46) నాలుగ

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

గాయిత్రినగర్ మెగా కిడ్స్ వార్షికోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారు.

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : విద్యార్థుల భౌవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉంటుందని మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్ మెగా కిడ్స్ స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతి చిన్నారి ప్రతిభలను ప్రోత్సహించటం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల బాధ్యత అని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న మెగా కిడ్స్ యాజమాన్యాన్ని అభినందిచారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలచిన చిన్నారులకు ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రఘువీర్‌నాథ్ రావు, ప్రిన్సిపల్ సుచిత్రా పాటిల్, వైస్ ప్రిన్సిపల్ హరిప్రియ, తైక్వాండ్ వెంకటేశ్వరరావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ఆటగాళ్ల ప్రతిభను ఇనుమడింపజేస్తాయి

- నార్సింగి బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యఅతిథులు

నార్సింగి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : క్రీడా పోటీలు ఆటగాళ్ల ప్రతిభను ఇనుమడింపజేస్తాయని నార్సింగి బిఆర్ఎస్ అధ్యక్షులు బి.విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 21.జట్లు పాల్గొనగా, నార్సింగి డైమండ్స్ వారియర్స్ జట్టు ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతలకు కప్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ...ఆటలు మనలో చురుకుతనంను, ఆరోగ్యంను, ఆత్మ విశ్వాసంను పెంచతాయన్నారు. గెలుపు-ఓటములను సమా నంగా స్వీకరించే గుణంను పెంచుతాయని తెలిపారు. పిల్లలు, పెద్దలు ఎవరైనా తమ సమకాలీకులతో ఆటలు ఆడటంను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పరి ముత్యాలు, రవియాదవ్, ప్రభాకర్, వాసు, రమణ, కృష్ణ, చిరంజీవి, ఆసిఫ్, వెంకట్, మహేందర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిపారవశ్యంలో స్వరభారతి శివోహం

చిన్నారుల గాత్ర సంగీతకచేరిలో ఒక దృశ్యం

నాంపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : స్వరభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివోహం పేరుతో సంస్థ విద్యార్థులు, గురువులు, ఫౌండేషన్ సభ్యులు సంయుక్త పాల్గొని పరమశివుని స్తుతిస్తూ నిర్వహించిన గాత్ర, వాద్య, నాట్యప్రదర్శనల్లో ప్రతీ అంశంలోనూ శివనామస్మరణతో ఆహుతులను శివోహం భక్తిపారవశ్యంలో ఓలలాడించింది. రెండువందలకు పైగా విద్యార్థులు వేణువు, వయోలిన్, మృదంగం, తబల వాయిద్యాలతో భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో మహిశివుడ్ని స్మరింపజేశారు. కేశవదాస్ షహనాయ్ వాద్యం, గాడేపల్లి శ్రీనివాస్ గాత్రంలో శివోహం, శివతాండవ స్తోత్రం తన్మయుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారు రాధ, ప్రముఖ కర్ణాటక సంగీత గురువు పద్మావతి, ప్రముఖ ఆస్ట్రానమీ విద్వాన్ ఆంజనేయులు, డైరెక్టర్ గాడిపల్లి సంధ్య, మేనేజర్స్ దివ్య, ప్రసన్న తదితరులు పాల్గొని విద్యార్థులకు జ్ఞాపికలు బహూకరించారు. గత దశాబ్దకాలంగా విద్యార్థులతో శివోహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు తోడ్పడతాయి

-డాక్టర్ ఎంసి. అజయ్ కుమార్

పోటీలను ప్రారంభిస్తున్న అరోరా డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సి. అజయ్ కుమార్ బృందం

చిక్కడపల్లి ఫిబ్రవరి 16,ప్రభాతవార్త: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని అరోరా డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సి. అజయ్ కుమార్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి అరోరా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక"అరోరా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా హాజరైన అజయ్ కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, క్రీడల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రీడాస్ఫూర్తి మరియు టీమ్ వర్క్ పెంపొందుతాయి" అని పేర్కొన్నారు. మొత్తం 32 జట్లు తలపడుతున్న ఈ మెగా టోర్నమెంట్ ఐదు రోజుల పాటు హోరాహోరీగా సాగనుంది. ఈ పోటీలలో గెలుపొందిన భారీగా బహుమతులుంటాయన్నారు. ఈ టోర్నమెంట్ స్పాన్సర్, విసట్రీ కంపెనీ సీఈఓ కిరణ్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి వ్యక్తిత్వ వికాసాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల శారీరక విద్యా దర్శకుడు అనిల్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల అధిపతులు , అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న భాగ్యనగర్ కావడి సేవా సంఘం ప్రతినిధులు

పలు ఆలయాల్లో ఘనంగా శివపార్వతుల కల్యాణం

బోయిన్‌పల్లిలో పూజలు చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి తదితరులు



కేశవగిరిపై శ్రీ ఉమామహేశ్వరుల కల్యాణం తిలకిస్తున్న భక్తులు

దేవి దేవాలయంలో మహాదేవునికి అభిషేక పూజ చేస్తున్న శివశక్తి పీఠాధిపతి ఆశామాతా

రాజన్నబావి తుల్జాభవానీ దేవాలయంలో కైలాసనాథునిగా దర్శనమిస్తున్న అమ్మవారు

శివాలయంలో పూజలు చేసిన లింగ్విస్టిక్‌మైనార్టీ సెల్ యూత్ చైర్మన్ మురళీమోహన్ సింగ్

శివాలయంలో పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్లు మమతసంతోష్‌గుప్త, శంకర్ యాదవ్‌లు దృశ్యం

ఆమీర్‌పేటలోని బాపునగర్‌లో శ్రీ వీరాంజనేయ, శ్రీ వెంకటేశ్వర, శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాము రాథోడ్

శ్రీ భ్రమరాంబదేవి సమేత చెన్నమల్లికార్జున స్వామి ఆలయంలో ఆకట్టుకున్న నృత్యం

హరిహర క్షేత్రంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న విద్యార్థి జెఎసి చైర్మన్ వేముల రామకృష్ణ, మహేశ్వరి దంపతులు

ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకలలో శ్రీకృష్ణ చాముండేశ్వరి స్వామి మరియు ఎమ్మెల్యే ముఠా గోపాల్, శాసనమండలి సభ్యులు దాసోజు శ్రవణ్, పెద్ద శ్రీశైలం గౌడ్, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్, ఐపీఎస్ అధికారి డాక్టర్ జే.డి.లక్ష్మీనారాయణ, తదితరులు

2వ వార్డులో పూజలు చేస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తదితరులు

కీసర గుట్ట ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జలమండలి కార్మికులకు న్యాయం : మొగుళ్ళ రాజిరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కరింపబడని జలమండలి కార్మికుల సమస్యలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గత రెండేళ్ల నుండి ఒక్కొక్కటిగా పరిస్కారమవుతున్నాయని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. సోమవారం బర్కత్‌పుర, ఐఎన్‌టియుసి కార్యాలయంలో బిఆర్ఎస్ అనుబంధ బిఆర్‌టియు వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఇందూరి తిరుపతితో సహా పలువురు నేతలు మొగుళ్ళ రాజిరెడ్డి సమక్షంలో ఐఎన్‌టియుసి అనుబంధ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికీ ఐఎన్‌టియుసి కండువా కప్పి మొగుళ్ళ రాజిరెడ్డి యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అనుబంధ బిఆర్‌టియు వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జలమండలి కార్మికుల ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా మోసం చేసాడని ఆరోపించారు. గత గుర్తింపు సంఘాల ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచి, కార్యరూపంలో ఏమీ చేయకుండా చేతులు దులుపుకున్న తీరు, నాయకత్వం వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. జనరల్ ట్రాన్స్ ఫర్, ఓటి కంపోజిషన్, ప్రమోషన్స్ వంటి సమస్యలను ఇప్పటికే జలమండలి యాజమాన్యంతో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ నేతలు చేర్చించి పరిష్కరించామని తెలిపారు. మిగిలి ఉన్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇటీవలే జలమండలి ఎండి దృష్టికి తీసుకెళ్లామని, వాటిని కూడా త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందూరి తిరుపతి మాట్లాడుతూ మొగుళ్ళ రాజిరెడ్డి ఓటి కంపోజిషన్ సమస్యపై మేనేజ్‌మెంట్‌తో నేరుగా చర్చించి, కార్మికులకు లబ్ధి చేకూరేలా నిర్ణయం తీసుకురావడం ద్వారా నిజమైన నాయకత్వం ఎలా ఉండాలో చూపించారని అన్నారు. కార్మికుల కోసం నిజంగా పోరాడేది ఒక్క తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే అనే గుర్తించి మొగుళ్ళ రాజిరెడ్డి నాయకత్వంలో నడుస్తున్న యూనియన్‌లో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అసోసియేట్ అధ్యక్షుడు అల్లి శ్రావణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ఆనంద్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి, నేతలు సి.రాజు, ఏ.అశోక్, మోతిరం, మన్సూర్ అలీ, నియమత అలీ, మల్లేష్, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలి ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరిన ఇందూరి తిరుపతిని అభినందిస్తున్న మొగుళ్ళ రాజిరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కరానికి కృషి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

-అండర్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

అత్తాపూర్ ఫిబ్రవరి16,ప్రభాతవార్త :

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం కాటేదాన్ పరిధిలో రూ. 15.34 లక్షలతో చేపట్టే డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.... మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రూ. 15.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో సాయి కాలనీలోని బాప్టిస్ట్ చర్చి సమీపంలో 250 ఎంఎం డయా ఎస్‌డబ్ల్యుజి పైప్‌లైన్ నిర్మాణం మరియు జాయింటింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన కాంగ్రెస్ అధ్యక్షులు ధనుంజయ్,నాయకులు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్,జలమండలి అధికారులు జిఎం లక్ష్మి, ఎడిజి ఎం రేణుక ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో మోసం

- నిందితుడిని అరెస్ట్ చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో మోసానికి పాల్పడిన నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. వైజాగ్‌కు చెందిన బీటెక్ విద్యార్థి దేవులపల్లి వెంకటపృధ్వి ఉద్యోగ అవకాశాల కోసం నగారానికి వచ్చాడు. శివ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ద్వారా వైజాగ్‌కు చెందినగరంలో ఉంటున్న పాలవర్తి వంశీ(30) పరిచయం అయ్యాడు. అమెజాన్‌లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి వెంకటపృధ్వి వద్ద గత అగస్టులో రూ. 160 లక్షలు తీసుకొన్నాడు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని అర్బన్ నిమో కేఫ్‌లో ఇంట ర్వ్యూలు తీసుకొన్నాడు. వెంకట కృష్ణతోపాటు మరో నలుగురైదుగురు వద్ద నుంచి సైతం వంశీ ఇలానే ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేశాడు. కాగా ఉద్యోగం రాకపోవడం, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా రోజులు గడుపుతుండటంతో అనుమానం వచ్చిన వెంకటకృష్ణ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి వంశీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అరెస్ట్ అయిన నిందితుడు వంశీ

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

నార్సింగి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : సబ్‌స్టేషన్ మేయింటెనెన్స్ పని కోసం ఈ క్రింది ఫీడర్ల పరిధుల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని నార్సింగి సెక్షన్ ఏఈ వి.మణికొంత ఒక ప్రకటనలో తెలిపారు. 11.కేవీ జిఎంఆర్ ఖానాపూర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30.గంటల నుంచి సాయంత్రం 5.గంటల వరకు ఖానాపూర్, ఔటర్ సర్వీసు రోడ్డు పరిధుల్లో కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11.కేవీ శ్రీదేవి ఫీడర్ పరిధిలో 2:30.గంటల నుంచి సాయంత్రం 5.గంటల వరకు కోకాపేట్, శ్రీకృష్ణ గోసేవా వట్టినాగులపల్లి, వివేకానందనగర్ ప్రాంతాలలో, 11.కేవీ వట్టినాగులపల్లి ఫీడర్ పరిధిలో 2:30.గంటల నుంచి సాయంత్రం 5.గంటల వరకు వట్టినాగులపల్లి, వివేకానందనగర్ కాలనీలలో, 11.కేవీ జయభేరి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30.గంటల నుంచి 5.గంటల వరకు ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు, పద్మశ్రీలేఔట్, 11.కేవీ ఓఆర్ఆర్ ఫీడర్ పరిధిలో 2:30.గంటల నుంచి 5.గంటల వరకు వట్టినాగులపల్లి గ్రామం, 11.కేవీ లన్సన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30.గంటల నుంచి సాయంత్రం 5.గంటల వరకు లన్సన్ ఇంటానియ అపార్టుమెంట్స్ ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని వివరించారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా మాకు సహకరించాలని ఏఈ మణికంఠ తెలిపారు.

పలు ప్రాంతాల్లో...

చార్మినార్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా మంగళవారం ఉదయం 11నుంచి 12 గంటలు వరకు కిషన్‌బాగ్,జూ క్వార్టర్స్,చిరాగ్ అలీ నగర్,బహదూర్‌పుర పాంతాలలో,12 నుంచి 1 గంట వరకు అత్తాపూర్ ఆఫీస్,కిషన్‌బాగ్ ఆర్‌టిఓ కార్యాలయం వెనుక,2 నుంచి మూడు గంటలు వరకు కిషన్‌బాగ్ నౌ నెంబరు రోడ్డు,అర్షమహల్,సిక్‌చావనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు.

దేశ సంస్కృతి సాహిత్యం ప్రజలను ఐక్యంగా ఉంచుతుంది

త్రిపుర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్

చిక్కడపల్లి ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త) : దేశ సంస్కృతి సాహిత్యం ప్రజలను ఐక్యం గా ఉంచుతుంది అని త్రిపుర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్ అన్నారు. విభిన్న రాష్ట్రాలకు చెందిన నృత్య కళాకారులు ను ఒకే వేదిక పై ప్రదర్శనలు ఇప్పించటం సాంస్కృతిక పరస్పర అవగాహన కు దోహద పడుతాయి అని చెప్పారు. సోమవారం సృజన సంస్థ గత పదిహేను సంవత్సరాలు గా వివిధ రాజ్యాలలో జాతీయ నృత్య ప్రదర్శన లు నిర్వహిస్తూ నృత్య కళలకు ఇస్తున్న ప్రోత్సాహం అభినంద నీయం అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంకు చెందిన సృజన సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, త్రిపుర సమాచార సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రెండు రోజుల పాటు జాతీయ నృత్యోత్సవం నిర్వహించారు. త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల నగరం లోనీ ముక్తోదర ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ అమర్నాథ్ గౌడ్ లాంఛనం గా వేడుకల్ని దీపారాధన చేసి ప్రారంభించారు రెండు రోజుల నాట్య ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్ర పేరిణి నృత్యం తో పాటు ఒడిశా కథా కాళి,మణిపూరి దెబ్బుని, దోమిల్ జానపద నృత్యం కేరళ మోహిని అటమ్, రాజస్థానీ జానపద నృత్యాలు తమిళ నాడు కి చెందిన భరత నాట్యం ఆంధ్ర కి చెందిన కూచిపూడి ఉత్తర భారత దేశం కి చెందిన కథక్ తో పాటు ఈశాన్య రాష్ట్రాల కి చెందిన జానపద నృత్యాలు బిహు, సత్త్రియలను కళాకారులు నర్తించారు త్రిపుర సమాచార సాంస్కృతిక శాఖ కార్యదర్శి ప్రదీప్ కుమార్ చక్రవర్తి తమ అభినందన తెలిపారు సంస్థ స్థాపకురాలు అంజనాచౌదరి జాతీయ నృత్యోత్సవ నివేదిక సమర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న త్రిపుర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్

శివరాత్రి జాగరణలో రక్తికట్టించిన శ్రీకృష్ణరాయబారం

శ్రీకృష్ణరాయబారం నాటకంలో ఒక దృశ్యం

నాంపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీరామకృష్ణా నాట్యమండలి సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ 50వసంతాల వేడుకల్లో భాగంగా శివరాత్రి జాగరణను శ్రీకృష్ణ రాయబారం నాటక ప్రదర్శనతో రక్తికట్టించారు. శ్రీకృష్ణునిగా బి.కాటంరాజు, అర్జుడుగా బి.నారాయణస్వామి, దుర్యోధనుడుగా పిల్లట్ల లక్ష్మీకాంతశర్మ, ధర్మరాజుగా జొన్నలగడ్డ జగన్మోహనరావు, భీముడుగా పుచ్చా సాంబశివారెడ్డి, ద్రౌపదిగా గంధం రాజేశ్వరి తదితరులు ఆయా పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించి జీవించారు.డి.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, డోలక్ బ్రహ్మంలు అద్భుత సంగీత సహకారం అందించి నాటకప్రదర్శనను మరింత రక్తికట్టించారు. నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులను ఘనంగా సత్కరించారు. నాటక రంగానికి పూర్వ వైభవంగా తీసుకురావాలని వారిని కోరారు.

శ్రీరామాలయంలో శివ భక్తి గీతాలాపన

గానం చేస్తున్న గాయనీమణులు ఎం. వి. సుబ్బలక్ష్మి మ్మ. రమణకుమారి

చిక్కడపల్లి ఫిబ్రవరి 16(ప్రభాతవార్త): శ్రీరామాలయం దేవాలయంలో శివ భక్తి గీతాలాపన కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా జరిగింది. సోమవారం రాగరాగిణి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయనీమణులు ఎం. వి. సుబ్బలక్ష్మి, రమణకుమారి తమ గాత్రంతో భక్తులను పరవశింపజేశారు. ఈ సందర్భంగా వారు జననీ శివకామిని, శ్రీ పార్వతీ దేవి ఓంకార రూపిణి, దేవదేవం భజే, కానరార కైలాస నివాసా, శంభో శివ శివ దేవ దేవ, ధవళాచల మందిర, నీలకంధర దేవా వంటి భక్తి గీతాలను ఆలపించి ఆహూతులను అలరించారు. కార్యక్రమంలో శ్రీధర్ మోహన్, మెహర్ కుమార్ కంకరి, రమణకుమారి, సుబ్బలక్ష్మిలు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త శ్రీ రాహుల్ గారు మరియు ఇతర ముఖ్యులు ఈ వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బంజారాహిల్స్‌లో భారీగా నిషేధిత ఈ-సిగరెట్లు పట్టివేత

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః

బంజారాహిల్స్‌లో అక్రమంగా విక్రయిస్తున్న నిషేధిత విదేశీ ఇ-సిగరెట్లను బంజారాహిల్స్ భారీగా స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబర్12లోని భాయి కీ చాయ్ సమీపంలో విదేశీ ఈసిగరెట్లు అక్రమంగా విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. తనిఖీల్లో ముషీరాబాద్‌కు చెందిన 21 ఏళ్ల విద్యార్థి ఒస్మాన్ ఘాని చౌదరి పట్టుబడ్డాడు.అతని వద్ద నుంచి 4 ఎల్ఫ్‌బార్ (40, 000 పఫ్స్), 1 క్రౌన్‌బార్ (15,000 పఫ్స్) సహా మొత్తం రూ.18,500 విలువైన నిషేధిత ఈసిగరెట్లు, ఒక ఐఫోన్ 16 ప్రో మాక్స్, అలాగే హోండా ఆక్టివా టీజీ 09 8936 ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసిన వస్తువుల విలువ రూ.68,500గా అంచనా వేశారు.విచారణలో నిందితుడు పుణేకు చెందిన ఇర్షాద్ అనే వ్యక్తి నుంచి ఈ నిషేధిత ఈసిగరెట్లు తెప్పించి, ఆన్‌లైన్ ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బంజారాహిల్స్ పోలీసులు తెలిపారు.

క్రెడిట్ కార్డ్ పేరుతో ఒకరు.. కొరియర్ పేరిట మరొకరు.

- బంజారాహిల్స్ ఠాణాలో సైబర్ బాధితుల ఫిర్యాదు.

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్తః

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు సైబర్ మోసాల సంఘటనలో బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సంఘటనల్లో మొత్తం రూ. 66వేల మేర బాధితులు నష్టపోయారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని శ్రీరామ్ నగర్లో నివసించే ప్రైవేట్ ఉద్యోగి సంభునాథ్ సాహూ (36)కు 12న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి, క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుతానంటూ నమ్మించాడు. నమ్మిన బాధితుడు తన క్రెడిట్ కార్డ్ చివరి నాలుగు అంకెలను వెల్లడించడంతో అతని ఆర్‌బీఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ నుంచి రూ.26,671 డెబిట్ అయ్యాయి. మరో సంఘటనలో ఎంఎల్ఏ కాలనీ హుడా హైట్స్‌కు చెందిన వ్యాపారవేత్త కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి (46) 13న ఆయన తండ్రికి ది ప్రొఫెషనల్ కొరియర్స్ పేరిట వచ్చిన వాట్సాప్ సందేశంలో పార్సిల్ డెలివరీకి తక్కువ చెల్లింపు అంటూ లింక్ పంపించారు. ఆ లింక్ ఓపెన్ చేస

ఆడపిల్లలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కళ్యాణ లక్ష్మి చెక్కులనుఅందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, తహశీల్దార్ అసదుల్లాఖాన్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డల పెళ్లి కోసం తల్లిదండ్రులకు భారం పడకుండా సిఎం రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మారేడ్‌పల్లి మండల పరిధిలోని 8 కుటుంబాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తహశీల్దార్ అసదుల్లాఖాన్‌తో కలిసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పవర్‌బోర్ వెల్స్‌కు విద్యుత్‌ను పునరుద్ధరించాలి : సౌందర్య

జలమండలి జిఎంకు వినతిపత్రం అందజేస్తున్న అడ్డగుట్ట బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌వెల్స్‌కు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని అడ్డగుట్ట బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య సోమవారం జలమండలి జిఎం వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన పవర్‌బోర్‌వెల్స్‌కు విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించి మంచినీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి,బిజెపి నాయకులు వెంకట్‌స్వామి, హంసరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి : మాజీ కార్పొరేటర్

డిసితో చర్చిస్తున్న శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసిని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సోమవారం కలిసారు. సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా డిసి భోగేశ్వర్‌తో సమస్యలుపై ఆమె చర్చించారు. ఫాగింగ్, వీధి దీపాలు, పారిశుధ్యం సమస్యలు తక్షణ పరిష్కరించాలని కోరారు. పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని స్పష్టం చేశారు.

చార్మినార్ జోన్ ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జీహెచ్‌యంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు జరిగిన కార్యక్రమంలో యాకుత్‌పురా సర్కిల్‌కు సంబంధించిన ఇంజినీరింగ్ సమస్యపై ఒకటి, చార్మినార్ సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ సమస్యపై మరొకటి కలిపి మొత్తం రెండు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జోన్ పరిధిలోని సంతోష్‌నగర్, యాకుత్‌పురా, మలక్‌పేట్, చార్మినార్, మూసారాంబాగ్ సర్కిళ్లలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, అక్రమ నిర్మాణాలు, వీధి దీపాలు, కుక్కలు బెడదా, క్రీడా మైదానాలు, పార్కులు, దోమలు తదితర సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయాలన్నారు. సోమవారం అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులచే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఏఎంసీ కె. రాజారావు, సీనియర్ అసిస్టెంట్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు...దౌర్జన్య పాలన : ఇబ్రహీం శేఖర్

సైఫాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ప్రజాపాలన అని డబ్బాలు కొట్టుకుంటున్న కాంగ్రెస్ తెలంగాణలో దౌర్జన్య పాలన కొనసాగిస్తోందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలలో తమ పార్టీ గుర్తు నుంచి గెలిచిన మేడ్చల్ జిల్లా అలియాబాద్ 18వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్, మెదక్ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ అరుణలను కౌంటింగ్ సెంటర్ నుంచి ఎత్తుకెళ్లడాన్ని నిరసిస్తూ, సోమవారం ట్యాంక్‌బండ్‌పై నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎస్‌పీ ఆధ్వ ర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ తమ కౌన్సిలర్‌లను బలవంతంగా, బెదిరింపులకు పాల్పడి, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు కిడ్నాప్ చేశారని ఆరోపించారు. అధికార పార్టీ ఇటువంటి చర్యలకు పాల్ప డటం దారుణమని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, న్యాయంగా తమ కౌన్సిలర్‌లను అప్పజెప్పాలని కోరారు. ఎన్నికల కమీషన్ ఈ విషయంలో పారదర్శకంగా, న్యాయబద్ధంగా వ్యవహరించాలని, లేనిపక్షం న్యాయ పోరాటం చేపడతామని హెచ్చరించారు.

లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ల బదిలీ

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : పాతబస్తీలో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. నగర పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్ ఆదివారం 63 మంది పోలీసు అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాజా బదిలీలలో చార్మినార్ జోన్‌లోని ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్ర ప్రసాద్ వర్మ గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా, ఛత్రినాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్.మోహన్‌రావును అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఆసీఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.కోటేశ్వర్‌రావును ఛత్రినాక ఇన్‌స్పెక్టర్‌గా, రాష్ట్ర గవర్నర్ పైలెట్‌లో ట్రాఫిక్ అడ్మిన్ ఎస్ఐగా ఉన్న ఆర్.కృష్ణమూర్తి నాయుడును ఛత్రినాక డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా, సీపీ కార్యాలయంలో నిరీక్షణలో ఉన్న ఎస్.సంతోషంను ఛత్రినాక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. అదిరెడ్డి బదిలీ అయ్యారు. ఇక రాజేంద్రనగర్ జోన్‌లోని ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్యను సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. ఆయన స్థానంలో ట్రాఫిక్ విభాగంలో ఉన్న ఇ.జంగయ్యను బదిలీ చేశారు.

గొప్ప మానవతా నవల రామకృష్ణ ప్రేమలహరి

- తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియల్లోకెల్లా నవల ప్రక్రియ ఇటీవల బాగా తగ్గిందని, డాక్టర్ రామకృష్ణ సూర రచించిన ప్రేమలహరి (కొండంత ప్రేమ-కూసింత పగ) అనే నవల గొప్ప మానవతా నవలగా వెలుగొందుతుందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ఏదిచేయాలన్నా ప్రణాళిక ఉండాలి... ప్రణాళిక నుండి ప్రయోజనం పుడుతుంది... రచయిత రామకృష్ణ ప్రణాళికాపరంగా ఈ నవల వ్రాసారని, సినిమాగా తీసి తెరకు ఎక్కించేంత సామర్థ్యం ఉన్న నవల ఇదని ప్రశంసించారు. భారతప్రభుత్వంలో బాధ్యతగల ఉన్నత ఉద్యోగ స్థానంలో విధులు నిర్వహిస్తూనే సాహిత్యంపై తనకున్న అభిరుచితో మంచి నవల అందించారన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో కె.పి.అశోక్‌కుమార్ సభాధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య వెలుదండ నిత్యానందరావు విశిష్ట అతిథులు డా. సి.ఆర్.త్యాగరాజ్, డా. పి.వి. సుబ్బారెడ్డి, వి.నాగలక్ష్మి, మేడ రామమోహన్, రచయిత డా. సూర రామకృష్ణ తదితరులతో కలిసి ప్రేమలహరి నవలను ఆవిష్కరించారు. కె.పి.అశోక్‌కుమార్ గ్రంథ సమీక్ష కావించారు. డా. బండి సాయన్న సభకు స్వాగతం పలికి సమన్వయం కావించారు.

ప్రేమలహరి నవలను ఆవిష్కరిస్తున్న నిత్యానందరావు, త్యాగరాజ్, నాగలక్ష్మి, రామకృష్ణ, అశోక్‌కుమార్ తదితర అతిథులు

గణిత శాస్త్రంలో మేధావులు భారతీయులు : ఆచార్య కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి ఫిబ్రవరి 16(ప్రభాతవార్త): సున్నా ను కనుగొన్న ఆర్యభట్టు భారతీయుడు అని సున్నా ప్రతి సంఖ్యా విలువ పెంచినట్లు భారతీయులు ప్రపంచం లో గణిత శాస్త్రం లో మేధావులు గా దేశ విలువ పెంచారని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. అట్టి గణిత శాస్త్ర మేధావులలో శ్రీనివాస రామానుజం ఆధునిక శతాబ్ది లో ప్రముఖుడు అని చెప్పారు. సోమవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో శ్రీనివాస రామానుజం యాది లో సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గణితం తప్ప మరో సబ్జెక్ట్ పై అవగాహన లేని శ్రీనివాస రామానుజం కళాశాల లో ప్రవేశానికి అర్హత పొందలేక పోయారని చెప్పారు. అలాంటి బాల మేధావి ఇంగ్లాండ్ లోని హార్వర్డ్ యూనివర్సిటీ లో ఫెలో షిప్ పొంది రేఖాగణితం లో విశేష పరిశోధన చేశారు. ముప్పై రెండు ఏళ్ళ వయసులో నే ఆయన మృతి చెందినా ఆయన జీవితం యువత కు స్ఫూర్తి ఇస్తుంది అని అన్నారు శ్రీనివాస రామానుజం జన్మ దిన మైన డిసెంబర్ 22 ను జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం గా ప్రకటించారని తెలిపారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన సభలో కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యులు ఎస్ బి రామ్ గాయకుడు రామ సుబ్రహ్మణ్యం , భమిడి ఉష తదితరులు పాల్గొన్నారు.

సిఎంసీ కొంపల్లి సర్కిల్‌లో ప్రజావాణీ

వినతిపత్రం స్వీకరిస్తున్న దృశ్యం

కొంపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

సిఎంసీ కొంపల్లి సర్కిల్ 56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 1 వినతి పత్రం స్వీకరించబడింది. స్వీకరించిన వినతిని సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ, దానిని త్వరితగతిన పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా ఉపయోగపడుతోందని తెలిపారు.

అలరించిన హనుమద్దాసు పౌరాణిక, చారిత్రక పద్యనాటకం

పద్యనాటకం చేస్తున్న కళాకారులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మన్యంకొండ శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పాలమూరు కళా విపంచి వారిచే మాన్యంకొండ హనుమద్దాసు పౌరాణిక, చారిత్రక పద్యనాటకం పలువురుని అలరించింది. మహబూబ్‌నగర్‌లోని మన్నెంకొండ శ్రీలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి 8గంటల నుండి రాత్రి 12 గంటల వరకు జరిగిన నాటకాన్ని చూసిన భక్తుల తన్మయ్యత్వంతో ఆద్యంతం భక్తి పారావశ్యంతో కరతాళ ధ్వానులతో ప్రాంగణం మారుమ్రోగింది. దేవాలయ చైర్మన్ మధుసూదన్, అర్చక స్వాములు సంతోషం ఆశీస్సులు అందజేషి కళాకారులందరిని సన్మానించారు. వెంకటేశ్వరునిగా పరుషోతమాచారి పద్మావతిగా సురభి ప్రియాంక, హనుమద్దాసుగా, దర్శకునిగా గుంపుల సుదర్శన్, వెంకయ్యగా నారాయణస్వామి తమ తమ నటనా గానామృతంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసి ఆకట్టుకున్నారు.

హిల్ కౌంటీ విల్లాస్ మహిళల నిరసన

ఎమ్మెల్యే వినతిపత్రం అందజేస్తున్న హిల్ కౌంటీ విల్లాస్ మహిళలు

నిజాంపేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

హిల్ కౌంటీ విల్లాస్ మహిళలు సమాజంలో నెలకొన్న పరిపాలనా స్థబ్దతను తొలగించాలనే డిమాండ్‌తో శాంతియుత నిరసన కొనసాగిస్తున్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద నిరసన శిబిరాన్ని సందర్శించి మహిళా సభ్యులతో మాట్లాడారు. వారి సమస్యలను పూర్తిగా విన్న అనంతరం, సంబంధిత డైరెక్టర్లతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు తనను ముందుగా సమాచారం ఇవ్వకుండా వివిధ ప్రభుత్వ అధికారులను, పోలీస్ విభాగాన్ని సంప్రదించాల్సి వచ్చిన పరిస్థితిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు తనను నాయకత్వం వహించేందుకు ఎన్నుకున్నందున, ఇలాంటి విషయాల్లో ముందుగా తనకు తెలియజేయాలని సూచించారు. మహిళా సభ్యులు తమ ఏకైక డిమాండ్‌గా క్రింది నలుగురు డైరెక్టర్లు రాజేందర్ రెడ్డి కాయతి, కోగంటి ప్రవీణ్, శ్రీదేవి చిట్టూరి, సతీష్ అన్నే రాజీనామా చేసి, తాజా ఎన్నికలకు మార్గం సుగమం చేయాలని పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే జోక్యంతో త్వరలోనే శాంతియుత, ప్రజాస్వామ్య పరిష్కారం లభిస్తుందని నివాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు.

శివ భక్తులకు అన్న ప్రసాద వితరణ

అన్న ప్రసాద వితరణలో భక్తులు

అల్వాల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: దేవుని అల్వాల్‌లోని శ్రీ నీల కంఠేశ్వర మంగళ దేవి శివాలయంలో శివ భక్తులకు అన్న ప్రసాద వితరణ సోమవారం జరిగింది. 13 సంవత్సరాలు కాలంగా జాగరణ చేసిన శిశ భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతోందని సురేష్ ఎలక్ట్రికల్ నిర్వాహకులు తెలిపారు. అన్న వితరణలో బాగంగా 1400 మంది ప్రసాదాన్ని స్వీకరించినట్లు పేర్కొన్నారు.

డ్రగ్స్ మాఫియాను సమూలంగా అరికట్టాలి : టిడిపి నేతలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రమాదకర స్థాయికి చేరుకున్న డ్రగ్స్ మాఫియాను సమూలంగా అరికట్టాలని, డ్రగ్స్ రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, నాగు నగేష్, పి.బాలరాజ్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల విక్రయాలు మరియు వినియోగంపై గణాంకాలను విడుదలచేస్తూ, గత 11నెలల కాలంలో 8000 వేలకు పైగా డ్రగ్స్ కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మాఫియా ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకుంటోందని, డ్రగ్స్ వల్ల హింస, అనారోగ్యం, నైతిక విలువల పతనం జరిగి కుటుంబాలు కూలిపోతున్నాయని, నేరాలు భారీగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ముఠాలతో పాటు, బెంగుళూరు వంటి ఇతర ప్రాంతాల నుంచి జరుగుతున్న డ్రగ్స్ సరఫరా గొలుసును తెంచివేయాలని సూచించారు. డ్రగ్స్ విక్రయించే మెడికల్ షాపులపై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నిరంతరం నిఘా ఉంచాలని, యువతకు అవగాహనా సదస్సులు నిర్వహించి, వారి భవిష్యత్తును కాపాడాలని, జీరో డ్రగ్స్ పాలసీని పక్కాగా అమలుచేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రం డ్రగ్స్ రహితంగా మారా లంటే కేవలం పోలీస్ చర్యలే సరిపోవని, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు సైతం పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు తడక వినోద్, సుదర్శన్‌రెడ్డి, భాను ప్రకాష్, పి.వంశీకృష్ణ, శ్యాంసుందర్, కరణం కిరణ్, ఎస్.ప్రకాష్, జోగిందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నల్లెల్ల కిషోర్ తదితరులు

భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి

చార్మినార్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని చార్‌కమాన్ జెవెల్లర్స్ అండ్ షరాఫా అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ కుమార్ అగర్వాల్ అన్నారు. ఆదివారం రాత్రి చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో జరిగిన భజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అంతకు ముందు అజయ్ కుమార్ అగర్వాల్ కుటుంబ సభ్యులతో కలిసి మందిరంలో ఉన్న శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని తెలియజేశారు.మందిరంలో నిర్వహించిన గాయకులు ప్రియ సోని,ప్రతీక్ దాహిమా, ఫంకజ్ ఓజ్జ భజన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అనిల్ గోయల్,విజయ్ కుమార్ అగర్వాల్,గోవింద ప్రసాద్‌పాల్గొన్నారు.

అభిషేకం నిర్వహిస్తున్న అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు

ఖైరతాబాద్ ప్రీమియర్ లీగ్ విజేత ఫ్యాషన్ జోన్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మహాశివరాత్రిని పురస్కరించుకొని పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 6 జట్లు పాల్గొనగా ఆదివారం రాత్రి ఆయా జట్లకు పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఫ్యాషన్ జోన్ టీం విజేతగా నిలువగా పీజేఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి. విజయారెడ్డి విజేతలకు రూ. 20వేల నగదు బహుమతితోపాటు పురస్కారాన్ని అందించారు. రన్నరప్‌గా నిలిచిన జేఆర్ టైగర్స్‌కు రూ. 10వేల నగదు, పురస్కారం అందించారు. వీరితోపాటు వివిధ విభాగాదలలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతులను అందించారు.

జీడిమెట్ల,గాజులరామారం సర్కిళ్లలో ప్రజావాణికి ఫిర్యాదులు నిల్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్ల పరిధిలలో ప్రజావాణిలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గాజులరామారం సర్కిల్57లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఒక ఫిర్యాదు నమోదైనట్లు కమిషనర్ శ్రీపాదరామేశ్వర్ తెలిపారు. జీడిమెట్ల సర్కిల్55లో ఉప కమిషనర్ డి.శంకర్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణికి ఒక్కఫిర్యాదు కూడా రాకపోవడం వింతగా మారింది. సర్కిల్ కార్యాలయాలు మార్పు కావడంతో పాటు కుత్బుల్లాపూర్ జోన్ పరిధి ఏర్పడటంతో జోనల్ పరిదిలోని ఏడు మున్సిపల్ సర్కిళ్ల ఫిర్యాదులు జోనల్ కమిషనర్ వద్దకు వెళుతుండటంతో జీడిమెట్ల సర్కిల్, గాజులరామారం సర్కిళ్లలో ఫిర్యాదులు తగ్గుముఖం పట్టాయి.

అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం

నిజాంపేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. భా.రా.స.మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం సాధించింది. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అలియాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జిగా వ్యవహరించగా గెలుపొందిన కౌన్సిలర్లకు, అలాగే చైర్మన్‌గా ఎన్నికైన కంటం శిరీష కృష్ణ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.కార్యక్ర మంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైసిగారి శ్రీనివాస్, కొలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

ఆస్థితగాదాలో తండ్రి కొడుకులకు ఏడాది జైలు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : ఆస్థితగాదాలో తండ్రి, ఇద్దరు కుమారులకు కోర్టు ఏడాది సాధారణ జైలుశిక్ష, పదివేల రూపాయల చొప్పున జరిమానా విధించింది. ఇన్‌స్పెక్టర్ పి.మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం...2015లో జరిగిన ఆస్థితగాదా గొడవలో తండ్రి ఎస్.శ్రీనివాస్ చార్రి, కుమారులు ఎస్.విజయ్ కుమార్, ఎస్.అజయ్ కుమార్‌లపై శాలిబండ పోలీసుస్టేషన్ పరిధిలో కేసు నమోదైయ్యింది. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.శ్రీకాంత్, సీడీఓ ఎ.ఎల్. వేణుగోపాల రాజులు తగిన సాక్ష్యాధారాలతో చార్జిషీట్ దాఖలు చేశారు. నాంపల్లి 16 ఏసీజేఎం కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రేమలత బలమైన వాదనలు వినిపించారు.సోమవారం 16 ఏసీజేఎం కోర్టు జడ్జి గుబ్బా ప్రభాకర్ తుది తీర్పు వెలువరించారు.నిందితులు శ్రీనివాస్‌చార్రి, ఎస్.విజయ్ కుమార్, ఎస్.అజయ్ కుమార్‌లకు ఏడాది సాధారణ జైలుశిక్ష,పదివేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో మూడు నెలల సాధారణ జైలుశిక్ష అనుభించాలని పేర్కొన్నారు. నిందితులను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : నేడు ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ న్యూ శ్రీనివాస కాలనీ ఫీడర్ ప్రాంతంలోని శ్రీనివాస కాలనీ, సర్వే నంబర్ 191, ఎన్‌టిఆర్ నగర్, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటలు వరకు ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ ప్రశాంతి హిల్స్ ఫీడర్‌లోని మధురానగర్ ఫేజ్ 1,2,3, శ్రీనివాస కాలనీ పార్క్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రొడక్షన్‌లో పని చేస్తున్న వ్యక్తి అదృశ్యం

చార్మినార్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రొడక్షన్‌లో పని చేస్తున్న ఓ వ్యక్తి అదృశ్యమైనసంఘటన కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ సుమన్ కథనం ప్రకారం..ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రొడక్షన్‌లో పని చేస్తున్న కె.సుబ్రమణ్యం భార్య (33) కూతురుతో పాతబస్తీ కామాటిపుర ప్రాంతంలో నివాసం ఉంటున్నారు.కాగా ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లినబాల సుబ్రమణ్యం తిరిగి ఇంటికి రాలేదు.అతని కోసం అన్ని చోట

మారుతి మందిర్‌లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

స్వామివారి కళ్యాణం లో పాల్గొన్న దేవాలయం ధర్మకర్తలు చిట్టంపల్లి కిరణ్ కుమార్ తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:
దిల్ షుక్ నగర్ మారుతి మందిర్ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయం ధర్మకర్తలు చిట్టంపల్లి కిరణ్ కుమార్ తదితరులు శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టంపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. మారుతి మందిర్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ రవీందర్ రెడ్డి, సూపర్ వైజార్ గోవర్ధన్, ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మలతో పాటు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బాబు సుదర్శన్ తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :
ఓల్డ్ మలక్ పేట్ హనుమాన్ దేవాలయంలో దేవాలయం చైర్మన్ బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ బాబు సుదర్శన్ ,కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో భక్తులకు వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదిన వేడుకలను కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరసింహ్మారావు, అమర్ నాథ్ ,నర్సింగ్ రావు, రవి, వెంకటేష్, చుక్కా కృష్ణ, సూర్య, సంపత్ పంతులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరాలకు మార్గదర్శకం

సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దళిత గిరిజన సేవా సంఘం అధ్యక్షులు బట్టు దాస్ రావు , ప్రధాన కార్యదర్శి కొర్ర చందు నాయక్ తదితరులు

మలక్ పేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:
సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని దళిత గిరిజన సేవా సంఘం అధ్యక్షులు బట్టు దాస్ రావు పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని మలక్ పేట బంజారా బస్తీలో జరిగిన కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి శాంతి మార్గంలో నడవాలని సంత్ సేవాలాల్ అందరిలో స్ఫూర్తి నింపారని పేర్కొన్నారు. బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొర్ర చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చాందిని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

క్రీడాకారులను అభినందిస్తున్న మందముల పరమేశ్వర్ రెడ్డి

నాచారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బండబావి కమ్యూనిటీ హాల్‌లో పరమేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమం పరమేశ్వర యూత్ అధ్యక్షులు నాగి ముదిరాజ్, శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండి, ఆరోగ్యంగా, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, పరమేశ్వర్ రెడ్డి రావడం వల్ల యువతలో మరింత ఉత్సాహం పెరిగింది. యువతకు ఇలాంటి ప్రోత్సాహం ఎంతో అవసరం" అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మక్తాల బాలరాజ్ గౌడ్, తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, జానీ వేణు, నిక్కీ గౌడ్, టిల్లు, కప్పర సాయి, ఎస్వీ కిట్టు, సురేష్ గౌడ్, పర్వతాలు, వెంకన్న, జయంత్, వినేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

మాజీ కార్పొరేటర్ లచ్చిరెడ్డికి సన్మానం

వనస్థలిపురం. ఫిబ్రవరి.16.ప్రభాతవార్త.
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మరియు 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బిఎన్ రెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి ,సమస్యల పరిష్కారానికి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సహకరించినందుకు కాలనీ సభ్యులు శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..కార్పొరేటర్ గా 5 సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు కాలనీ అభివృద్ధికి మరియు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి ధనరాజ్, సహ కార్యదర్శి రవి కిరణ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, అజయ్, కాశిరెడ్డి, హరి గోపాల్, రామచంద్ర మూర్తి, దేవి పోచమ్మ ఆలయ కార్యదర్శి బొజ్జ లక్ష్మారెడ్డి ఉన్నారు.

ప్రజావాణికి ప్రజాస్పందన కరువు

-ఫిర్యాదులు పట్టించుకోవడంలో అధికారులు విఫలం
-అనేక సమస్యలు ఉన్న ఫిర్యాదులు సున్నా

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజాస్పందన కరువైంది. సరూర్‌నగర్, ఎల్బీనగర్, హయాత్ నగర్, నాగోల్ సర్కిల్ పరిధిలోని పలు సమస్యలకు సంబంధించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు ఉంటాయని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రజల నుంచి అనుకున్న మేర స్పందన లభించడం లేదు. చాలాకాలంగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ వాటిపై అధికారులు సరైన చర్యలు చేపట్టకపోవడం దాంతో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అధికారుల తీరు పట్ల ప్రజలు పెదవి విరుస్తూ ప్రజావాణి కార్యక్రమానికి దూరంగా ఉంటున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయా కార్యాలయాలలో ఏర్పాటు చేస్తున్నప్పటికీ మొక్కుబడిగా కేవలం రెండు మూడు మాత్రమే ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని కూడా పరిగణలోకి తీసుకొని పరిష్కరించే చర్యలు అధికారులు తీసుకోక

సర్కిల్ కార్యాలయం

పోవడంతో ప్రజలు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ప్రజావాణి కార్యక్రమాన్ని పట్టించుకోవడం మానేశారు. నాలుగు సర్కిళ్ల పరిధిలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నప్పటికీ ఆయా సమస్యలు పరిష్కారాన్ని నోచుకోకపోగా ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు కూడా ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం మానేశారు. ప్రజలు ఇస్తున్న ఫిర్యాదులు బుట్టదాఖలు చేయడం వల్లే ప్రజావాణికి స్పందన కరువైందని పలువురు అధికారుల తీర్పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వినోభానగర్‌లో శివకేశవుల దివ్య కల్యాణ మహోత్సవం

-మహాశివరాత్రి సందర్భంగా వేంకటేశ్వరాలయంలో భక్తి తరంగాలు

నేరేడ్ మెట్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త :
వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించబడింది. శివకేశవుల ఏకత్వాన్ని ప్రతిబింబించే శివపర్వతుల కల్యాణం, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగింది. ప్రభాత వేళల నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శాస్త్రోక్త విధానంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం శివపర్వతుల దివ్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శివకేశవుల కల్యాణ మహిమను, దాని ఆధ్యాత్మిక ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. హరిహర తత్వాన్ని చాటిచెప్పే ఈ ఉత్సవం ఆలయ ప్రాంగణాన్ని భక్తి పరవశంతో నింపింది. కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 మందికి పైగా భక్తులు కళ్యాణాన్ని దర్శించి శివకేశవుల అనుగ్రహం పొందారు. తీర్థప్రసాదాల పంపిణీతో పాటు అన్నప్రసాదాన్ని కూడా

సమృద్ధిగా అందించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు చెరుకు రసం, రత్నపురి గడ్డ, పండ్లు, తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇమ్మడి లక్ష్మీ నారాయణ చెరుకు రసం పంపిణీకి, ఇల్లెందుల సంతోష్ కజ్జూర్ పండ్లకు ఆర్థిక సహాయం అందించారు. వారి సేవలను ఆలయ వర్గాలు అభినందించాయి. శివకేశవుల కల్యాణ మహోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ఉత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించిందని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయాలి : మోతిలాల్ నాయక్

సైదాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ విగ్రహం నల్లమల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటనను సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్ తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంజారాహిల్స్‌లోని బంజారాభవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను భోగ్ బండారో పూజ సాధుసంతులతో కాకుండా రాజకీయ నాయకులతో ప్రభుత్వం నిర్వహించడం సరికాదన్నారు. బంజారాలను బంజారాభవన్ దరిదాపుల్లోకి రాకుండా పోలీసు బందోబస్తుతో కట్టడి చేసిన ముఖ్యమంత్రికి తమ పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని మోతిలాల్ నాయక్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న బంజారాలకు ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ ను అటవీ ప్రాంతానికే పరిమితం చేస్తూ, ఆయన విగ్రహాన్ని నల్లమల అడవిలో ఏర్పాటు చేయడం ఎంత మాత్రం సరికాదని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బంజారాల ఆత్మగౌరవంతో ఆడుకుం

సమావేశంలో మాట్లాడుతున్న కొర్ర మోతిలాల్ నాయక్

టే సహించేది లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైద్రాబాద్‌లో లేదా నగర పరిసర ప్రాంతాల్లో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి బంజారాల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ తీరును మార్చుకోకుంటే లక్షమందితో ఇందిరాపార్కులో ధర్నా నిర్వహించి తమ సత్తా చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ నాయక్, నాగు నాయక్, సరిత బాయి, శాంతి బాయి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యువత శారీరక దారుఢ్యానికి ప్రాధాన్యతనివ్వాలి : యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: యువత శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనివ్వాలని టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాలాపూర్ సమీపంలోని మల్లాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న వైఎఆర్ కన్వెన్షన్‌లో అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో యెల్మేటి రాంరెడ్డి మెమోరియల్ తెలంగాణ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ ఛాంపియన్ షిప్, మిస్టర్ తెలంగాణ ఐకాన్ క్లాసిక్-2026 పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చెడు వ్యవనాలకు బానిసలవుతున్న యువతలో చైతన్యం తెచ్చేందుకు అదే విధంగా స్ఫూర్తి నింపేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి పట్టుగొమ్మలైన యువత మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ యువత చక్కని ఆరోగ్యంతో దృఢంగా ఉండడానికి ప్రాధాన్యతనివ్వాలని ఆయన సూచించారు. కాగా ఈ పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆదిభట్ల ఎసిపి ప్రదీప్‌కుమా

బాడీ బిల్డింగ్ పోటీల విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసిన ఆదిభట్ల ఎసిపి ప్రదీప్‌కుమార్‌రెడ్డి: చిత్రంలో పోటీల నిర్వాహకుడు టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి తదితరులు

ర్‌రెడ్డి, బాలాపూర్ ఇన్స్ పెక్టర్ సుధాకర్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిలు ట్రోఫీలు, షీల్డ్‌లు, నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, గోవర్ధన్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, రఘునందనాచారి, ఎర్ర జైహింద్, బాల్‌నింగని జంగయ్య, అహ్మద్ బామ్, శ్రీకాంత్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్, తొట్ల భానుప్రసాద్, చలపతిరెడ్డి, రాజేష్ ఠాకూర్, పి.ప్రభాకర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, కృష్ణంరాజుగౌడ్, అరవింద్‌గౌడ్, బాలరాజ్, బద్దం మల్లారెడ్డిలతో పాటు తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు బాడీ బిల్డర్లు, క్రీడాభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బ్రైట్ అండ్ బ్లూమ్స్ స్కూల్ వార్షికోత్సవం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నేషనల్ వాలీబాల్ టీం సభ్యుడు జిఆర్ కిరణ్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:
బడంగ్‌పేట్‌లోని బ్రైట్ అండ్ బ్లూమ్స్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల డైరెక్టర్లు పి.జ్యోత్స్న శాంతి, వి.జీవన్ సాయిల ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం సమీపంలోని ప్రజా భవన్‌లో వార్షికోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన నేషనల్ వాలీబాల్ ప్లేయర్ జిఆర్ కిరణ్‌రెడ్డి, డిఆర్‌డిఓ శాస్త్రవేత్త వి. మాలతి, జబర్దస్ ఫేమ్ చలాకి చంటి, కిరణ్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం చదువుతో పాటు ప్రతిభా పాటవ రంగాల్లో సత్తా చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలపై హైడ్రామా

-కౌన్సిలర్ నిర్బంధం ఆరోపణలతో ఉద్రిక్తత

తుర్కయంజాల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త): ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం తీవ్ర ఉద్రిక్తతల మధ్య హైడ్రామా చోటుచేసుకుంది. సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్‌ను బీఆర్ఎస్ నాయకులు నిర్బంధించారని కుటుంబ సభ్యులు ఆరోపించడం కలకలం రేపింది. ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లకే చైర్మన్ పదవి ఇవ్వాలని, స్థానికేతరులకు అవకాశం ఇవ్వకూడదని కౌన్సిలర్ ఆకుల యాదగిరి పట్టుబట్టినట్లు సమాచారం. ఈ విషయాన్ని ప్రశ్నించడమే కారణంగా ఆయనను నిర్బంధించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. సోమవారం నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశానికి యాదగిరి హాజరుకాకపోవడంతో ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లు అయింది. ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ కూడా తీవ్రంగా మండిపడింది. స్థానిక ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కౌన్సిల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఒక దశలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో సమావేశాన్ని వాయిదా వేయడం తప్పనిసరి అయింది. మంగళవారం జరగబోయే సమావేశానికి కౌన్సిలర్ యాదగిరి హాజరవుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా పనిచేస్తున్న ఆకుల యాదగిరి గతంలో కూడా వైస్ చైర్మన్ గా పనిచేసి ప్రస్తుతం చైర్మన్ రేస్ లో ఉన్నట్లు బాధితులు పేర్కొన్నారు. గతంలో ఆయన హాజరు కాకపోతే నిర్బంధం ఆరోపణలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాండ్ ప్రాంగణంలో ఈశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాగరణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత ఆకారపు అరుణ్ పటేల్ తదితరులు

శివ పార్వతి కళ్యాణంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ రమేష్ గౌడ్ దంపతులు

కుషాయిగూడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త
ముల్లోకాల అధిపతి శివపార్వతుల కళ్యాణం ద్వారా లోక కళ్యాణం సిద్ధిస్తుందని కాప్రా మాజీ కౌన్సిలర్ ఎర్ర రమేష్ గౌడ్ పేర్కొన్నారు. మహాశివ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని సుమారు 600 సంవత్సరాల చరిత్ర గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన శివ పార్వతి కళ్యాణం లో పట్టు వస్త్రాలను ఆనవాయితీగా అందిస్తూ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి సంపూర్ణ అనుగ్రహంతో లోక కళ్యాణం జరిగే విధంగా ప్రతి సంవత్సరం కల్యాణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఎండోమెంట్ ఈవో కృష్ణమాచార్యులు సిబ్బంది కమిటీ సభ్యులు పాల్గొన్నారు

ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు

దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న లింగాల బసవరాజ్ గౌడ్, సురేష్ గౌడ్, తిగుల్ల నరేందర్ గౌడ్ తదితరులు

మలక్ పేట ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :
గడ్డి అన్నారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో దేవాలయం ధర్మకర్త లింగాల బసవరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి .దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త లింగాల బసవరాజు గౌడ్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయంలో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల సీనప్ప, ఆర్. ఉమారాణి, విజయలక్ష్మి, రాజేందర్ గౌడ్, ఎల్.విశ్వ కృష్ణ, రవి శేఖర్‌గౌడ్, రాజలింగం, నితేష్, నరేందర్ పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

మన్సూరబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్. బి నగర్ ని యోజకవర్గం మన్సూరాబాద్‌లోని సెంట్రల్ బ్యాంకు కాలనీ శ్రీ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ఫౌండర్ మరియు చైర్మన్ శ్రీ జక్కిడి ప్రసన్న ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆ శివపార్వతుల అనుగ్రహం ప్రజ లందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఉండాలని జక్కిడి తెలిపా రు. ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న జక్కిడి

నేడు గ్రీన్‌హిల్స్ కాలనీలో చీరెల పంపిణీ

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవిం ద శర్మ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సబ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఖిల్లామైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన తర్వాత పార్టీ కార్యా లయంలో కేక్‌కట్ చేసి, పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్దఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా క్రిస్మస్ ప్రేమవిందు

సభా వేదికపై మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

సైదాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:
క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణా ప్రభుత్వ నేతృత్వంలోని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ప్రేమవిందు కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగోజిగూడ పాస్టర్స్ అధ్యక్షుడు ఆనంద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, ఎస్ఎల్ఓసి ప్రభాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా మొయినుద్దీన్, బెజవాడ రవికుమార్, నల్లిమిల్లి మోజెస్, బాలసుందర్‌రావు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి దంపతులు